షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు   తెలుగు దినపత్రిక

సంపుటి : 1  సంచిక : 338  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  గురువారం 24 అక్టోబర్ 2024  పేజీలు 8 : వెల 5/-  ఒంగోలు

VOLUME : 01 ISSUE : 338 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 24 October 2024 PAGES : 8 PRICE : 5/-



## టెర్రర్ ఫండింగ్‌పై ద్వంద్వ ప్రమాణాలు

- చైనాకు మోదీ చురకలు
- ఉగ్రవాదంపై పోరుకు యావత్ ప్రపంచం ఏకతాటిపై నిలవాలి
- ఉగ్రవాదం, ఉగ్రవాదులకు నిధుల సరఫరా అనేవి చాలా తీవ్రమైన సమస్యలు
- వీటిని చాలా సమర్థవంతంగా ఎదుర్కోవాలి
- ప్రపంచ శాంతికి విఘాతం కలిగించే రాడికలైజేషన్‌పై అప్రమత్తంగా ఉండాలి
- యువతను అతివాదులుగా మారేందుకు ప్రేరేపించడాన్ని (రాడికలైజేషన్) సమష్టిగా ప్రపంచదేశాలు అడ్డుకోవాలి

### ఉచిత ఇసుకను అక్రమంగా విక్రయిస్తే

# పీడీ యాక్ట్

- ఏటా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు,
- శారదా పీఠానికి ఇచ్చిన భూమి వెనక్కి
- చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ
- గ్యాస్ సిలిండర్ కొనుగోలు చేస్తే 48 గంటల్లో ఖాతాల్లో నగదు జమ
- శారదా పీఠానికి ఇచ్చిన 15 ఎకరాల భూమిని వెనక్కి తీసుకోవాలని కేబినెట్ నిర్ణయం
- ఉచిత ఇసుక విధానంలో సీనరేజ్, జీఎస్టీ ఛార్జీల రద్దుకు కేబినెట్ ఆమోదం
- ఆలయ కమిటీల్లో బ్రాహ్మణులు, నాయీ బ్రాహ్మణులకు చోటు కల్పించేందుకు, సభ్యుల సంఖ్యను పెంచేందుకు చట్ట సవరణ



**అమరావతి**


ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం కేబినెట్ సమావేశం జరిగింది. దీపావళి నుంచి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చేందుకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే విశాఖలో శారదాపీఠానికి భూకేటాయింపును రద్దు చేసింది. ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది. కేబినెట్ భేటీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు, - మిగతా3లో




### వైసీపీకి వాసిరెడ్డి పద్మ

# రాజీనామా

- జగన్‌పై మహిళా నేత ధ్వజం!
- జగన్ చేస్తున్న మోసాన్ని వ్యతిరేకించడానికే తాను పార్టీ వీడుతున్నట్లు ప్రకటన
- జగన్ హయాంలో మహిళలకు స్వర్ణయుగం అనుకుంటే అది చాలా పొరపాటు అని వ్యాఖ్య
- రాజకీయాలు చేయడానికి మహిళలను అడ్డుపెట్టుకోవడం ఎంతవరకు కరెక్ట్ అంటూ ఆగ్రహం
- తనను పూర్తిగా రాజకీయాలకు దూరం చేయాలని కుట్ర చేశారంటూ ధ్వజం
- రాజకీయాలకు దూరమయ్యే ప్రసక్తే లేదన్న వాసిరెడ్డి పద్మ



## బ్రిక్స్‌లో చేరేందుకు 30 దేశాలు ఆసక్తి చూపుతున్నాయ్

- రష్యా అధ్యక్షుడు పుతిన్
- కూటమి విస్తరణ కోసం ఎవరినిపడితే వారిని చేర్చుకోదల్చుకోలేదు
- సమర్థంగా పని చేయడాన్ని దృష్టిలో పెట్టుకొనే గ్రూపు విస్తరణపై చర్చిస్తాం



## ఏపీపీఎస్సీ చైర్‌పర్సన్‌గా రిటైర్డ్ ఐపీఎస్ అధికారి

- ఏపీపీఎస్సీ చైర్‌పర్సన్‌గా అనురాధ నియామకం
- ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్
- గతంలో ఇంటెలిజెన్స్ చీఫ్, హోంశాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించిన అనురాధ
- గౌతమ్ సవాంగ్ రాజీనామా తర్వాత ఖాళీగా ఉన్న ఏపీపీఎస్సీ చైర్మన్ పదవి

### నువ్వా శాంతిభద్రతల

# గురించి మాట్లాడేది

- కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మాలనే ప్రయత్నంలో నోటి కొచ్చిందల్లా మాట్లాడుతున్నారు
- జగన్‌పై అనగాని ఫైర్
- జగన్ రెడ్డి పాలనలో మహిళలపై జరిగినన్ని దాడులు ఇంకెప్పుడైనా జరిగాయా
- ఐదేళ్లలో 2 లక్షలకు పైగా కేసులు నమోదైతే.. వాటిని నిరోధించేందుకు అసలు చర్యలు తీసుకున్నారా
- జగన్ రెడ్డి తన పాలనలో యువతను గంజాయి, డ్రగ్స్, నాసిరకం మద్యానికి అలవాటు చేసి వారిని పెడదారి పట్టించారు



**అమరావతి**

ఎన్నికల్లో ఘోరపరాజయంతో పరాభవంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గుడ్డెద్దు చేలో పడ్డట్టుగా వ్యవహరిస్తున్నారంటూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మాలనే ప్రయత్నంలో నోటి కొచ్చిందల్లా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. జగన్ రెడ్డి పాలనలో మహిళలపై జరిగినన్ని దాడులు ఇంకెప్పుడైనా జరిగాయా అని ప్రశ్నించారు. ఐదేళ్లలో 2 లక్షలకు పైగా కేసులు నమోదైతే.. వాటిని నిరోధించేందుకు అసలు చర్యలు తీసుకున్నారా అని నిలదీశారు. తన ఇంటి పక్కనే దళిత యువతిపై గ్యాంగ్ రేప్ జరిగితే నిందితుడు వెంకటరెడ్డిని ఐదేళ్ల పాటు అరెస్ట్ చేయకుండా చోద్యం చూసిన జగన్.. శాంతిభద్రతల గురించి మాట్లాడుతుంటే సిగ్గేస్తుందంటూ వ్యాఖ్యలు చేశారు. తన నియోజకవర్గంలోనే - మిగతా3లో

2

# రాష్ట్రంలో ఘోరమైన పరిస్థితులు



- రెడ్‌బుక్ పాలన సాగుతోంది
- రాష్ట్రంలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి..
- వైసీపీ పాలనలో మహిళలకు భరోసా ఇచ్చాం.
- దిశ యాప్ అందుబాటులోకి తెచ్చామని చెప్పుకొచ్చాం
- ఎస్‌ఓఎస్ బటన్ నొక్కిన వెంటనే పోలీసులను పంపించే వాళ్ళం
- గుంటూరులో దయనీయమైన ఘటన జరిగింది... ప్రభుత్వం ఏ విధంగా స్పందించిందో చూశాం
- ఏపీలో లా అండ్ ఆర్డర్‌పై జగన్ సంచలన వ్యాఖ్యలు
- సహానా కుటుంబాన్ని పరామర్శించిన జగన్
- పార్టీ తరపున సహానా ఫ్యామిలీని ఆదుకుంటామన్న మాజీ సీఎం

**గుంటూరు**


ఏపీలో లా అండ్ ఆర్డర్‌పై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గుంటూరు జీజీహెచ్‌లో బ్రెయిన్ డెడ్ అయిన సహానా కుటుంబసభ్యులను జగన్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దిగజారిపోయిందన్నారు. ఒక దళిత చెల్లి బలై పోయిందని విమర్శించారు. వైసీపీ పాలనలో మహిళలకు భరోసా ఇచ్చామని.. దిశ యాప్ అందుబాటులోకి తెచ్చామని చెప్పుకొచ్చారు. ప్రేమోన్మాది చేతిలో దాడికి గురై ప్రాణాలు కోల్పోయిన సహన కుటుంబసభ్యులకు ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ పరామర్శించారు. బుధవారం ఉదయం తాడేపల్లి నుంచి గుంటూరు జీజీహెచ్‌కు వెళ్లిన జగన్.. ముందుగా మార్చురీలో సహన మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం సహన - మిగతా3లో



## భారత్‌లోనే పోషకాహార లోపం

- 77 శాతం చిన్నారులకు పౌష్టికాహారం దూరమే
- మధ్య ప్రాంతాల్లో ఈ సమస్య భారత్‌లోనే ఎక్కువగా ఉంది
- 6-23 నెలల వయస్సు గల 77 శాతం మంది పిల్లలకు పౌష్టికాహారం అందట్లేదేఉఉ
- పిల్లలకు అందించే ఆహార నాణ్యతను అంచనా వేయడానికి కనీస ఆహార వైవిధ్యం స్కోర్‌ను ఉపయోగించాలి

## దూసుకొస్తున్న 'దానా' తుఫాన్



- ఓడరేవుల్లో రెండో ప్రమాద హెచ్చరికలు జారీ
- వాయవ్య బంగాళాఖాతంలో తీవ్ర తుఫాన్‌గా రూపాంతరం చెందుతుందని వాతావరణశాఖ అంచనా
- గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాము లోపు తీరం దాటే అవకాశం

# ఉచిత ఇసుకను అక్రమంగా విక్రయిస్తే పీడీ యాక్ట్

-మొదటిపేజీ తరువాయి

అధికారులు హాజరయ్యారు. ఈ కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగ కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలను మంత్రులు పార్థసారధి, అనిత, నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర వివరించారు.



**ఇసుక సీనరేజ్, జీఎస్టీ ఛార్జీలు రద్దు..**

కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఇసుక సీనరేజ్, జీఎస్టీ ఛార్జీలు రద్దుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. పూర్తిగా ఉచితంగా ఇసుకను అందజేస్తున్నామని తెలిపారు. ఉచిత ఇసుకతో వ్యాపారం చేసే వారిపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఉచిత ఇసుకను అక్రమంగా రవాణా చేసినా, విక్రయించిన వారిపై పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఇసుక కొరత ఉన్న ఐదు జిల్లాలో ప్రత్యామ్నయ్య పాయింట్లు ఏర్పాట్లు చేయనున్నామని వివరించారు. ఉచిత ఇసుకను ఇతర సరిహద్దు రాష్ట్రాలకు తరలించకుండా చెక్‌పోస్టులను బలోపేతం చేస్తామని, నిరంతరం సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోలన్నింటినీ ఈ పోర్టల్ గెజిట్‌లో పొందుపరిచేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు.

**దేవాలయ కమిటీల్లో సభ్యత్వం..**

రూ. 20 కోట్ల ఆదాయం వచ్చే దేవాలయాల కమిటీల్లో ఇదివరకు ఉన్న 15 మంది గల సభ్యుల సంఖ్యను 17 కు పెంచేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుల్లో బ్రాహ్మణులకు, నాయీ బ్రాహ్మణులకు సభ్యత్వం ఇవ్వాలని నిర్ణయించారు. విశాఖ నర్సింగ్ కళాశాలలో ప్రస్తుతమున్న సీట్లను 25 నుంచి 100 సీట్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుందని పార్థసారథి తెలిపారు. ఇందులో 25 టీచింగ్ పోస్టులకు, 58 నాన్ టీచింగ్ పోస్టులు మంజూరు చేసిందన్నారు. మంగళగిరిలో 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మారుస్తూ మంత్రి వర్గం తెలిపిందని మంత్రి వివరించారు. ప్రతి నియోజకవర్గంలో వంద పడకల ఆసుపత్రిని నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్ తెలిపిందని వెల్లడించారు.

**ఉచిత సిలిండర్ల షెడ్యూల్..**

ముఖ్యంగా సూపర్ సిక్స్‌లో ఇచ్చిన హామీల మేరకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ఈనెల 31 దీపావళి రోజు నుంచి పండుగ వాతావరణంలో ప్రారంభిస్తున్నట్లు మంత్రి మనోహర్ వెల్లడించారు. మూడు సిలిండర్ల పంపిణీ షెడ్యూల్‌ను ప్రకటించారు. ఏప్రిల్ 1 నుంచి జులైలో మొదటి గ్యాస్ సిలిండర్, ఆగస్టు నుంచి నవంబర్ వరకు రెండో గ్యాస్ సిలిండర్, డిసెంబర్ నుంచి మార్చి మధ్య వదకు మూడో గ్యాస్ సిలిండర్‌ను పొందవచ్చని పేర్కొన్నారు. సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లో డీబీటీ పద్ధతిలో వినియోగదారుడి అకౌంట్‌లో డబ్బులు జమ అవుతాయని వివరించారు. గ్యాస్ సిలిండర్ సమస్యలను పరిష్కరించేందుకు గాను గ్రామ, వార్డు సచివాలయంలో ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారానికి ఏర్పాట్లు చేశామన్నారు. ఈ పథకానికి ప్రతి యేడాది రూ. 2, 684 కోట్లు వ్యయం అవుతుందని, పేద మహిళలకు దీపావళి కానుకగా ప్రకటించినందుకు మహిళల తరుపున మంత్రి అనిత ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# ఏపీపీఎస్‌సీ చైర్‌పర్సన్‌గా రిటైర్డ్ ఐపీఎస్ అధికారి

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రిటైర్డ్ ఐపీఎస్ అధికారిణి అనురాధను ఏపీపీఎస్సీ చైర్‌పర్సన్‌గా నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. అనురాధ గతంలో ఇంటెలిజెన్స్ చీఫ్, హోంశాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. గత వైసీపీ ప్రభుత్వం గౌతమ్ సవాంగ్‌ను ఏపీపీఎస్సీ చైర్మన్‌గా నియమించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఏర్పడటంతో సవాంగ్ తన చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామా అనంతరం ఈ పదవి ఖాళీగానే ఉంది. తాజాగా అనురాధను ఏపీపీఎస్సీ చైర్‌పర్సన్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీపీఎస్సీ బాధ్యతల్ని గాడిన పెట్టాలని భావిస్తున్న ప్రభుత్వం ఆ బాధ్యతల్ని సమర్ధవంతంగా, నిష్పాక్షికంగా నిర్వహించే అధికారుల కోసం జల్లెడ పట్టి ఏపీ క్యాడర్‌కు చెందిన అనురాధను నియమించింది. ఏఆర్ అనురాధ ఏపీలో ఇంటెలిజెన్స్ విభాగానికి అధిపతిగా పనిచేసిన మొదటి మహిళా ఐపీఎస్ అధికారిగా గుర్తింపు పొందారు. డీజీ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో కూడా ఆమె పనిచేశారు. ఆమె ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలు జిల్లాల్లోఎస్పీగా, ఐజీగా పనిచేశారు.



1987 బ్యాచ్‌కు చెందిన ఏఆర్ అనురాధ భర్త నిమ్మగడ్డ సురేంద్రబాబు కూడా ఐపీఎస్ అధికారి కావడం విశేషం. అనురాధ నియామకానికి ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సుముఖత తెలుపడంతో ఆమెను నియమించినట్లు సమాచారం. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ తన పదవికి రాజీనామా చేశారు. వైసీపీ హయాంలో ఏపీపీఎస్సీ గ్రూప్స్ పరీక్షల నిర్వహణలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తీవ్రంగా ఆరోపించింది. గ్రూప్ 1 పరీక్షల మూల్యాంకనంలో అక్రమాలకు పాల్పడ్డారని, తమకుకావాల్సిన వారికి మేలు చేసేందుకు ఒకటికి మూడు సార్లు మూల్యాంకనం చేశారని విమర్శలు చేసింది. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన వెంటనే మరో ఏడాది పదవీ కాలం ఉన్నా సవాంగ్ ఏపీపీఎస్సీ బాధ్యతల నుంచి తప్పుకున్నారు.

# రాష్ట్రంలో ఘోరమైన పరిస్థితులు

-మొదటిపేజీ తరువాయి

కుటుంబ కుటుంబసభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతి భద్రతలు దిగజారిపోయాయని అన్నారు. ఓ దళిత చెల్లి బలైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వీన్‌తో పాటు మరికొందరు ఆమెను తీసుకెళ్లారని పేర్కొన్నారు. సహాన శరీరంపై గాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో మహిళలకు భరోసా ఇచ్చామని తెలిపారు. దిశ యాప్ అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. ఈ ఘటనపై ప్రభుత్వం ఏవిధంగా స్పందించిందో చూశామని అన్నారు. ప్రభుత్వంనుంచి ఎవరూ ముందుకు రాలేదని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి తోడుగా ఉండలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయని జగన్ అన్నారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన నడుస్తోందని మండిపడ్డారు. నిందితుడు నవీన్ టీడీపీకి చెందిన వాడు అని అన్నారు. చంద్రబాబుతోనూ నిందితుడు ఫొటోలు దిగారని చెప్పారు. అందుకే నవీన్‌ను కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. నిందితుడిని నిస్సిగ్గుగా వెనకేసుకొస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయని అనడానికి సహాన ఘటనే నిదర్శమని పేర్కొన్నారు. గుంటూరులో సహాన కుటుంబసభ్యులను పరామర్శించిన జగన్.. వైఎస్ఆర్ జిల్లా బద్వేలుకు బయల్దేరి వెళ్లారు. ప్రేమోన్మాది పెట్రోలు పోసి నిప్పు పెట్టడంతో ఇంటర్ విద్యార్థిని కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించనున్నారు.



**బాధితులకు సీఎం పరామర్శ**

జగన్ పర్యటన సమయంలోనే బద్వేలులో పెట్రోలు దాడికి గురై మరణించిన ఇంటర్ విద్యార్థిని కుటుంబాన్ని ఏపీ సీఎం చంద్రబాబు పరామర్శించారు. బాధిత కుటుంబసభ్యులతో బుధవారం ఉదయం ఫోన్ చేసి మాట్లాడారు. వారికి ధైర్యం చెప్పారు. నిందితుడిని అరెస్టు చేశామని.. కఠిన శిక్ష పడేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరుపుతామని చెప్పారు. అలాగే బాధిత కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు.

**అసలేం జరిగింది.**

గుంటూరు జిల్లా తెనాలికి చెందిన మధిర సహాన అనే యువతి ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తోంది. ఈ నెల 19వ తేదీన విధులు ముగించుకుని ఇంటికి వస్తున్న సమయంలో నవీన్ అనే వ్యక్తి ఆమెను కారులో ఎత్తుకెళ్లాడు. అనంతరం ఆమెపై దాడి చేయడంతో సహాన అపస్మారక స్థితిలోకి వెళ్లింది. దీంతో ఆమెను ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించి.. వారి తల్లిదండ్రులకు సమాచారం అందించాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పరారయ్యాడు. అయితే తమ కుమార్తె ఆస్పత్రిలో ఉందని తెలియడంతో కుటుంబసభ్యులు హుటాహుటినా ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే సహాన బ్రెయిన్ డెడ్ కావడంతో ఆమెను రక్షించుకోవడానికి శతవిధాలుగా ప్రయత్నించారు. చివరకు గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. అక్కడే వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ చివరకు మరణించింది.

**పవన్, బాలయ్య ఎందుకు వెళ్లలేదు..**

తెనాలి మంత్రి కూడా బాధితురాలిని చూసేందుకు రాలేదన్నారు. "నేను వస్తున్నానని తెలుసుకొని ఆలపాటి రాజా వచ్చాడంట. బాధిత కుటుంబానికి నష్ట పరిహారం ఇచ్చి ఎందుకు ఆదుకోలేదు. నిందితుడికి చంద్రబాబు కండువా కప్పిన ఫోటోలున్నాయి. ఎంపీ చంద్రశేఖర్‌తో నిందితుడు సన్నిహితంగా ఉన్నాడు. నిందితుడిని నిస్సిగ్గుగా వెనకేసుకొస్తున్నారు. బద్వేలు ఘటన, శ్రీకాకుళంలో ఇద్దరిపై అత్యాచారం ఘటన. చేసింది ఎవరూ అంటే టీడీపీకి చెందిన ప్రబుద్ధులు. పిఠాపురంలో టీడీపీ నాయకుడు పదహారేళ్ళ యువతిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అని చెప్పుకుంటారు. యువతిని పరామర్శించారా.. ఇంటికి వెళ్ళారా. హిందూపురంలో అత్తా కోడళ్ళుపై గ్యాంగ్ రేప్ జరిగింది. మూడు రోజుల పాటు నిందితులను అరెస్టు చేయలేదు. ఎమ్మెల్యే బాలకృష్ణ చూడటానికి కూడా వెళ్ళలేదు" అంటూ విమర్శించారు.

**రెడ్ బుక్ పాలనలో పోలీసులు...**

రెడ్ బుక్ పాలనలో పోలీసులు నిమగ్నమయ్యారని వ్యాఖ్యలు చేశారు. అత్యాచారాలను అరికట్టలేకపోయారన్నారు. చంద్రబాబు పాలనలోకి వచ్చిన మూడు నెలల్లో 77 మందిపై అత్యాచారాలు జరిగాయని.. ఏడు మంది హత్యకు గురయ్యారని తెలిపారు. ప్రభుత్వం ఏమైనా పట్టించుకుంటుందా అంటూ మండిపడ్డారు. రెడ్ బుక్ పాలనలో ఏమైనా చేయండి వెనకేసుకొస్తామని చంద్రబాబు అంటున్నారన్నారు. ఫోక్సో కోర్టులు, మహిళా కోర్టులు ఏర్పాటు చేశామని.. దిశ వాహనాలను ఇచ్చామని వెల్లడించారు. 19 జాతీయ అవార్డులు దిశా యాప్‌కు వచ్చాయన్నారు. పథకాలన్నీ ఎత్తి వేశారని.. మహిళలను మోసం చేశారని మండిపడ్డారు. మహిళలు బ్రతకడానికి ఇబ్బంది పడే స్థితికి తీసుకొచ్చారని అన్నారు. వైసీపీ నుంచి ప్రతీ బాధిత కుటుంబానికి పదిలక్షలు ఇస్తున్నామని.. తాము వచ్చిన తర్వాత ఏరి ఏరి నిందితులను పట్టుకుని జైలులో పెట్టిస్తామని స్పష్టం చేశారు. తప్పు జరిగిందని ఒప్పుకొని దర్యాప్తు చేయాలన్నారు. ప్రభుత్వం రాజకీయం చేస్తోందని విమర్శించారు. బాధితుల తరుపున వైసీపీ నిలబడుతుంటే రాజకీయం చేయడం ధర్మమేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. "దళితులంతా నా బంధువులే నా దగ్గరి వాళ్ళే" అంటూ జగన్ పేర్కొన్నారు.

## నువ్వా శాంతిభద్రతల గురించి మాట్లాడేది

-మొదటిపేజీ తరువాయి

దళిత మహిళ నాగమ్మపై ఆత్యాచారం జరిగితే జగన్ రెడ్డి కనీసం పట్టించుకున్నారా అని మండిపడ్డారు. జగన్ రెడ్డి తన పాలనలో యువతను గంజాయి, డ్రగ్స్, నాసిరకం మద్యానికి అలవాటు చేసి వారిని పెడదారి పట్టించారని విమర్శించారు. ఆ ప్రభావంతోనే సైకోలుగా మారిన మగాళ్లు మహిళలపై దాడులు కొనసాగిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం నేరాలను ఉక్కుపాదంతో అణిచివేస్తోందని స్పష్టం చేశారు. మహిళలపై దాడులు జరిగిన ఘటనల్లో వెనువెంటనే పార్టీలకు, కులాలకు, ప్రాంతాలకు అతీతంగా నిందితులను అరెస్ట్ చేసి శిక్షిస్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.



**జగన్ వ్యాఖ్యలు ఇవే...**

ఏపీలో లా అండ్ ఆర్డర్‌పై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్పీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గుంటూరు జీజీహెచ్‌లో బ్రెయిన్ డెడ్ అయిన సహానా కుటుంబసభ్యులను జగన్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దిగజారిపోయిందన్నారు. ఒక దళిత చెల్లి బలై పోయిందని విమర్శించారు. వైసీపీ పాలనలో మహిళలకు భరోసా ఇచ్చామని.. దిశ యాప్ అందుబాటులోకి తెచ్చామని చెప్పుకొచ్చారు. ఎస్ఓఎస్ బటన్ నొక్కిన వెంటనే పోలీసులను పంపించే వాళ్ళమన్నారు. చేసిన వాడు మన వాడైతే ఏం చేసినా పర్వాలేదు అన్న సంకేతాలు పంపుతున్నారని విమర్శించారు. గుంటూరులో దయనీయమైన ఘటన జరిగిందని... ప్రభుత్వం ఏ విధంగా స్పందించిందో చూశామన్నారు. సీఎం చంద్రబాబుతో నిందితుడు దిగిన ఫోటోలు ఉన్నాయన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం ధర్మం పాటించాలన్నారు. బ్రెయిన్ డెడ్ అయిన తర్వాత బాధితురాలిని ఆసుపత్రిలో చేర్చారని.. ప్రభుత్వం నుంచి ఎవరూ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కేవలం టీడీపీకి చెందిన యువకుడు కావడంతోనే ప్రభుత్వం స్పందించ లేదని విమర్శించారు. రెడ్ బుక్ పాలనలో పోలీసులు నిమగ్నమయ్యారని వ్యాఖ్యలు చేశారు. అత్యాచారాలను అరికట్టలేకపోయారన్నారు. చంద్రబాబు పాలనలోకి వచ్చిన మూడు నెలల్లో 77 మందిపై అత్యాచారాలు జరిగాయని.. ఏడు మంది హత్యకు గురయ్యారని తెలిపారు. ప్రభుత్వం ఏమైనా పట్టించుకుంటుందా అంటూ మండిపడ్డారు. రెడ్ బుక్ పాలనలో ఏమైనా చేయండి వెనకేసుకొస్తామని చంద్రబాబు అంటున్నారన్నారు. ఫోక్సో కోర్టులు, మహిళా కోర్టులు ఏర్పాటు చేశామని.. దిశ వాహనాలను ఇచ్చామని వెల్లడించారు. పథకాలన్నీ ఎత్తి వేశారని.. మహిళలను మోసం చేశారని మండిపడ్డారు. మహిళలు బ్రతకడానికి ఇబ్బంది పడే స్థితికి తీసుకొచ్చారని అన్నారు. తాము వచ్చిన తర్వాత ఏరి ఏరి నిందితులను పట్టుకుని జైలులో పెట్టిస్తామని స్పష్టం చేశారు. తప్పు జరిగిందని ఒప్పుకొని దర్యాప్తు చేయాలన్నారు. ప్రభుత్వం రాజకీయం చేస్తోందని జగన్ విమర్శించారు.

## వైసీపీకి వాసిరెడ్డి పద్మ రాజీనామా..

వైసీపీకి మరో భారీ షాక్ తగిలింది. మరో సీనియర్ మహిళా నేత, మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ పార్టీకి గుడ్ బై చెప్పారు. గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ఆమె.. తాజాగా పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. తన రాజీనామా లేఖను పార్టీ అధినేత వైఎస్ జగన్‌కు పంపారు.



రాజీనామాపై వాసిరెడ్డి పద్మ ప్రెస్ మీట్

ఈ సందర్భంగా వైసీపీకి రాజీనామా చేయడంపై ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. పార్టీలో తనతో పాటు చాలామందికి కొంతకాలంగా తీవ్ర అన్యాయం జరుగుతోందని ధ్వజమెత్తారు. ఇది తమకే కాకుండా రాష్ట్ర ప్రజానీకానికి జరుగుతున్న మోసం, అన్యాయమని ఆమె పేర్కొన్నారు. దీన్ని జగన్మోహన్ రెడ్డి ఎంతవరకైనా తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని వాసిరెడ్డి పద్మ మండిపడ్డారు. జగన్ చేస్తున్న మోసాన్ని వ్యతిరేకించడానికే తాను పార్టీ వీడుతున్నట్లు తెలిపారు. తాను మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా ఉన్న సమయంలో తనవంతు సాయం చేశానన్న ఆమె.. జగన్ పరిపాలన కాలంలో రాష్ట్ర మహిళలకు స్వర్ణయుగం అనుకుంటే అది చాలా పొరపాటు అని అన్నారు. ఆయన హయాంలో కూడా మహిళల పట్ల ఎన్నో వికృత సంఘటనలు జరిగాయని తెలిపారు. అప్పుడు సీఎంగానీ, హోంమంత్రిగానీ ఎందుకు బాధిత కుటుంబాలను పరామర్శించలేదని వాసిరెడ్డి పద్మ ప్రశ్నించారు. ఇప్పుడు రాజకీయాలు చేయడానికి మహిళలను అడ్డుపెట్టుకోవడం ఎంతవరకు సమంజసమని ఆమె అన్నారు. జగన్‌ను 11 స్థానాలకు పరిమితం చేసిన కోట్లాది మంది రాష్ట్ర ప్రజలు ఏ అభిప్రాయంతో ఉన్నారో.. ఇవాళ తాను అదే అభిప్రాయానికి వచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. తాను ఏకాకిని కాదని, తన వెంట చాలామంది ఉన్నారని ఆమె తెలిపారు. జగన్‌పై తాను ఒంటరి పోరాటం చేయడంలేదని, సామూహిక పోరాటం చేయబోతున్నానని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో నేరస్తులను పట్టుకోవడంలో పోలీస్ వ్యవస్థ బాగానే పని చేస్తోందన్నారు. అయితే, అసలు నేరాలు జరగకుండా ఒక పటిష్ఠమైన వ్యవస్థను తీసుకోరావాల్సిన అవసరం ఉందని తెలిపారు. దీనికోసం సామాజికంగా కొన్ని కార్యక్రమాలు చేపట్టాలని వాసిరెడ్డి పద్మ పిలుపునిచ్చారు. తనను పూర్తిగా రాజకీయాలకు దూరంగా ఉంచాలని కుట్ర జరిగిందన్నారు. తనకు జరిగిన తీవ్ర అన్యాయంపై పోరాటం చేస్తానని పేర్కొన్నారు. కానీ తాను రాజకీయాలకు దూరంగా ఉండబోనని స్పష్టం చేశారు. ప్రజలవైపే తన అడుగులు అని తెలిపారు.

## చంద్రన్న లక్ష్యం చేనేతల అభివృద్ధి

**అమరావతి :** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో చేనేతలే అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని చంద్రబాబు ఆదేశించారనిత్వరలో చేనేత సహకార సంఘ ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. దీనిలో భాగంగా నూతన సహకార సంఘాలను ఏర్పాటు చేయడంతో పాటు నిద్రాణస్థితిలో ఉన్న సంఘాలను బలోపేతం చేయాలని మంత్రి ఆదేశించారు. మంగళగిరిలోని హ్యాండ్లూమ్, టెక్స్ టైల్స్ కమిషనరేట్ లో వివిధ జిల్లాలకు చెందిన డీడీలు, ఏడీలతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, చేనేత కార్మికుల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రణాళికలు అమలు చేస్తున్నారన్నారు. గత ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా కృషి చేస్తున్నారన్నారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ మినహాయింపునకు చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. చేనేతలకు ప్రస్తుత ట్రెండ్ తగ్గట్లు శిక్షణ అందజేసి, తయ్యారైన వస్త్రాలకు మార్కెంట్ సదుపాయం కూడా కల్పించనున్నామన్నారు. చేనేతకు క్యాష్ లెస్ వైద్యమందించేలా బీమా సదుపాయం కల్పించనున్నామన్నారు. మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వనున్నామన్నారు. నూలుపై 15 శాతం సబ్సిడీ కూడా అందజేయనున్నారు. ఇవే కాకుండా 2014-19 మధ్య అమలు చేసిన అన్ని పథకాలనూ చేనేతలకు అందివ్వనునట్లు మంత్రి వెల్లడించారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు ముద్ర రుణాలపై చేనేత కార్మికులకు వ్యక్తిగత, సామూహిక రుణాలివ్వాలన్నారు. తెలియజేయాలన్నారు. ప్రస్తుతమున్న టెక్స్ టైల్స్ పార్కులను అభివృద్ధి చేయడంతో పాటు చీరాలలో నూతన టెక్స్ టైల్ పార్కు ఏర్పాటుచేయనున్నామన్నారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి చంద్రబాబు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో పాటు పథకాలపై చేనేతలకు అవగాహన కల్పించాలన్నారు. ఇందుకోసం అన్ని జిల్లాల్లోనూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నూతన సహకార సంఘాలను ఏర్పాటు చేయండి రాష్ట్రంలో నూతన సహకార సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సవిత ఆదేశించారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో బాలినేని భేటి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 23)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదన పవన్ కళ్యాణ్‌ను ఆయన పిలుపు మేరకు బుధవారం మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, జనసేన నేత (తరువాయి 4లో...)

# ప్రాణదాతలుగా రక్తదాతలు

## మార్కాపురం సిఐ సుబ్బారావు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 23)

ప్రాణదాతలుగా రక్తదాతలు నిలుస్తున్నారని మార్కాపురం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సుబ్బారావు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు బుధవారం మార్కాపురం పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపంలో బుధవారం సిఐ సుబ్బారావు ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సోదరుడు కందుల రామిరెడ్డి హాజరయ్యారు. రిబ్బన్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో సర్కిల్ పరిధిలో పనిచేసే పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది, ప్రజలు, స్వచ్ఛందంగా ఉత్సాహంగా ముందుకు వచ్చి 82 మంది రక్తదానం చేసారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలకు గుర్తుగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని, వారు చేసే ఈ రక్తదానం ఆపదలో ఉన్న ఎంతో మంది ప్రాణాలను రక్షించడానికి ఉపయోగపడుతుందని సిఐ తెలిపారు.



రక్తదానం చేసిన పోలీసు సిబ్బంది, ప్రజలకు పోలీస్ అధికారులు ఫ్రూట్ జ్యూస్, బిస్కెట్లను అందజేసారు. సమాజం కొరకు రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన సిబ్బంది, విద్యార్థులు, ప్రజలను అధికారులు అభినందించి, సర్టిఫికేట్స్‌లను అందజేశారు. ఈ రక్తదాన శిబిరంలో బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివి కృష్ణారావు, డాక్టర్ గణేష్, ఎస్ఐలు సైదుబాబు, అంకమ్మరావు, రాజమోహన్‌రావు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ఓ బ్రిడ్జి ప్రదేశాన్ని పరిశీలించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, అక్టోబర్ 23)

టంగుటూరు రైల్వే క్రాసింగ్ 194 నెంబర్ వద్ద నిర్మించనున్న నూతన ఆర్ఓ బ్రిడ్జి ప్రదేశాన్ని, రైల్వే క్రాసింగ్ 193 వద్ద సబ్‌వే నిర్మించేందుకు ప్రతిపాదిత ప్రదేశాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా రహదారులు, భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైల్వే క్రాసింగ్ 194 వద్ద



ప్రతిపాదించిన ఆర్ఓ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి ఎస్టిమేషన్, తదితర వివరాలను రైల్వే క్రాసింగ్ 193 వద్ద సబ్ వే నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదన 4

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం

## వెంబడించి పట్టుకున్న సబ్ కలెక్టర్

## 600 బస్తాల బియ్యం పట్టివేత

(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 23)

ప్రకాశం జిల్లా కంభం పట్టణం కందులాపురం సెంటర్ లో మార్కాపురం సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఎర్రగొండపాలెం మండలం అమ్మని గుడిపాడు గ్రామం నుంచి అక్రమంగా 600 బస్తాల రేషన్ బియ్యం వాహనాన్ని చాకచక్యంతో వెంబడించి పట్టుకున్న సబ్ కలెక్టర్ , బేస్తవారిపేట తహసీల్దార్ జితేంద్ర,రెవెన్యూ అధికారులు కలిసి బుధవారం రాత్రి 12-30గంటల సమయంలో దాదాపు 30 టన్నులకు పైగా రేషన్ బియ్యాన్ని పట్టుకొని వాహనాన్ని సీజ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ సహజిత్ వెంకట త్రినాథ్ మాట్లాడుతూ రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తే ఉపేక్షించేది లేదని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ రేషన్ బియ్యం ఎర్రగొండపాలెం నియోజకవర్గం పరిధిలోని అమ్మని గుడిపాడు నుంచి కుంట మీదుగా తమిళనాడు రాష్టం బంగారుపేటకి అక్రమంగా తరిస్తున్నారని సమాచారం అందిందన్నారు. సమాచారం అందిన వెంటనే చర్యలు తీసుకున్న అధికారులకు స్థానిక ప్రజలు అభినందించారు.



# గ్రామీణ భారతదేశంలో డ్రోన్ల సహకారంతో డిజిటల్ రికార్డులు సృష్టి

## డ్రోన్ సమ్మిట్‌లో ప్రజెంటేషన్ ద్వారా వివరించిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 23)

ఈ నెల 23న ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డ్రోన్ సమ్మిట్ లో భాగంగా విజయవాడ సి.కె కన్వెన్షన్‌లో ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ రోణంకి పాల్గొని 'గ్రామీణ భారతదేశంలో డ్రోన్ల సహకారంతో డిజిటల్ రికార్డులని సృష్టించుట' అనే అంశంపై ప్రజెంటేషన్‌ని వివరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన గ్రామీణ ప్రాంతాలలో జరిగిన రీ-సర్వే కార్యక్రమంలో, పట్టణ ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వామిత్వ కార్యక్రమంలో 'భూసర్వే ప్రక్రియలో డ్రోన్లు వినియోగించి సాంకేతిక సహకారంతో భూమిని కొలిచిన విధానం, మ్యాప్‌లు తయారీ మొదలగు అంశాలపై అంశాలపై ఆహుతులకు వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణను సత్కరించారు.



# సీఎం చంద్రబాబును కలిసిన వైసీపీ నేత కరణం బలరాం

(షణ్ముఖ వెలుగు, చీరాల, అక్టోబర్ 23)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడును చీరాల మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి అమరావతిలో సిఎం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వారిద్దరూ కాసేపు నవ్వుకుంటూ మాట్లాడుకున్నారు. బలరాం 2019లో చీరాల నుండి గెలుపొందిన అనంతరం వైసీపీకి జై కొట్టారు. ఆయన కుమారుడు కరణం వెంకటేష్ 2024 ఎన్నికల్లో చీరాల నుండి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఈ నేపథ్యంలో చంద్రబాబుతో బలరాం భేటీ కావడం రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. 4





## ఆర్ఓ బ్రిడ్జి ప్రదేశాన్ని పరిశీలించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా





వివరాలను ఆర్అండ్బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీటికి సంబంధించిన ఎస్టిమేషన్స్, ప్రతిపాదనలు త్వరగా పంపాలని ఆర్అండ్బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఒంగోలు ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, ఆర్అండ్బి ఎస్ఈ దేవానందం, ఈఈ గోపి నాయక్, ఏఈ నాగార్జున, తహశీల్దార్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌తో బాలినేని భేటి



బాలినేని శ్రీనివాసరెడ్డి అత్యవసర భేటి అయ్యారు. ఈ సందర్భంగా వారిరువురి మధ్య పలు రాజకీయ వ్యవహారాలు చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఒంగోలులో జరుగుతున్న రాజకీయ వ్యవహారాలతో పాటు జిల్లాలో వివిధ రాజకీయ అంశాలపై వారు చర్చించినట్లు సమాచారం.

## సిఎం చంద్రబాబును కలిసిన వైసీపీ నేత కరణం బలరాం



## విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 23)

జిల్లాలో 15 సంవత్సరాల పైబడి మీటర్ రీడర్లు గా పని చేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ,నెలవారి వేతనాలు అమలు చేయాలని, విద్యుత్ శాఖలో కొత్తగా ఏర్పడుతున్న సర్కిల్ ఆఫీసులో ఔట్సోర్సింగ్ సిబ్బంది కింద మీటర్ రీడర్‌ను నియమించాలని, ఏడికి ఏఐటీయూసీ నగర సమితి ఆధ్వర్యంలో విద్యుత్ భవనంలో ఏడీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి నగర నాయకులు శ్రీరామ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ 15 సంవత్సరాలు పైబడి విద్యుత్ శాఖలో మీటర్ రీడర్లు జిల్లాలో సుమారు 250 మంది పైగా ఉన్నారని గవర్నమెంట్ కొత్తగా స్మార్ట్ మీటర్లు ఉపయోగంలోకి తీసుకువచ్చిన తరుణంలో ప్రస్తుతం పని చేస్తున్న మీటర్ రీడర్లకు ఉపాధి దెబ్బతినే అవకాశం ఉంది, గత ప్రభుత్వం మీటర్ రీడర్లకి ఇలాంటి ఇబ్బంది కలిగించమని వారిని 2024 లెటర్ నెంబర్ ఈఎన్ఈవోఐ, సీవోవోఆర్/42/2024-ఓపీ ప్రకారం కొత్తగా జిల్లాకు సర్కిల్ ఆఫీసులో ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎనర్జీ డిపార్ట్మెంట్ వారి ఉత్తర్వులు జారీ చేశారు ప్రీపెయిడ్ మీటర్లు వస్తున్న తరుణంలో మీటర్ రీడర్స్ ఉద్యోగానికి భంగం కలిగించే ప్రమాదం ఉన్నదని వారికి ఉపాధి కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది, విద్యుత్ శాఖలో ఏపీఎస్పీడీఎస్సీఎల్, సీపీడీఎస్సీఎల్, ఈపీడీఎస్సీఎల్ పరిధిలో కొత్తగా ఏర్పడుతున్న 13 సర్కిల్ ఆఫీసులలో ఔట్సోర్సింగ్ సిబ్బంది క్రింద మీటర్ రీడర్లను వారి అర్హతలను బట్టి కంప్యూటర్ ఆపరేటర్లుగా వాచ్మెన్ గా అటెండర్లుగా డ్రైవర్లుగా నియమించి వారికి జీవనోపాధి దెబ్బతినకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మీటర్ లీడర్స్ యూనియన్ నాయకులు సిద్దయ్య, సాజిద్, నాగార్జునరెడ్డి, శివ నాగార్జున, విజయ్, శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్

(షణ్ముఖ వెలుగు, నాయిడుపేట, అక్టోబర్ 23)

నాయుడుపేట అంబేద్కర్ గురుకులం బుధవారం జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ను నిర్వహించారు. తిరుపతి, చిత్తూరు జిల్లాల డీసీఓ పద్మజా అధ్యక్షతన సైన్స్ ఫెయిర్ జరిగింది. పది గురుకులాల నుంచి 166



సైన్స్ ప్రాజెక్టలను విద్యార్థులు ప్రదర్శించారు. గురుకులం ప్రిన్సిపల్ డాక్టర్ దాదా ఫీర్ 10 గురుకుల పాఠశాల ప్రిన్సిపళ్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తెలుగు, ఇంగ్లీష్, మాథ్స్, సైన్స్, తదితరాంశాలపై సైన్స్ ఫెయిర్ ప్రదర్శించారు.

## కుక్కల బెడద నుంచి తప్పించండి

### తెలుగు యువత అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు



(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 23)

పామూరు పట్టణంలోని కుక్కల బెడదను తప్పించాలని పామూరు మండల తెలుగు యువత అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు కోరారు ఈ మేరకు బుధవారం పంచాయతీ కార్యదర్శి గంగిరెడ్డి అరవింద ను కలిసి టిడిపి నాయకులు తో కలిసి వినతి పత్రం అందజేశారు వీధి కుక్కలు పగలు రాత్రి లేకుండా రోడ్లమీద గుంపులుగా తిరుగుతూ పిల్లలను వృద్ధులపై దాడులు చేస్తున్నాయని ఒంటరిగా వెళ్తుంటే భయా ఆందోళనకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నర్సింగ్ సాంబయ్య , మెంటా నరసింహారావు, పందిటి హరీష్, సోమిశెట్టి శ్రీనివాసులు, టిడిపి, జనసేన నాయకులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానా

### మందుబాబులకు హెచ్చరిక

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, అక్టోబర్ 23)




మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానా తప్పదని ఎస్ఐ టి శ్రీరామ్ హెచ్చరించారు. బుధవారం ఆయన తన సిబ్బందితో కలిసి పామూరు బస్టాండ్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహిస్తున్న సమయంలో పట్టణంలోని ఇందిరా కాలనీకి చెందిన పులిపాటి బాలకేశవులు మద్యం సేవించి ఆటో నడుపుతున్నాడు. ఈ క్రమంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లో మద్యం సేవించినట్టు నిర్ధారించి కనిగిరి జేఎఫ్‌సీఎం కోర్టులో సదరు వ్యక్తిని ఎస్ఐ హాజరుపరిచారు. సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పోలురాజు సదరు వ్యక్తికి రూ.3000 జరిమానా, 3 రోజులు జైలు శిక్ష విధించి దర్శి సబ్ జైలుకి రిమాండ్ నిమిత్తం పంపారు. ఈ క్రమంలో కనిగిరి చుట్టుపక్కల ప్రాంతంలో ఎవరైనా మద్యం సేవించి వాహనాలను నడిపినట్లయితే పై విధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించి జరిమానా, జైలు శిక్ష విధించి రిమాండ్‌కు పంపుతామని ఎస్ఐ శ్రీరామ్ హెచ్చరించారు.

## రైతులకు రాయితీపై శనగ విత్తనాలు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 23)

బుధవారం ఇడుపూరు, బోడపాడు గ్రామాల యందు వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్తి, కంది, పొగాకు పంట పొలాలను ఏ.డీ.ఏ బాలాజీ నాయక్ పరిశీలించారు. ప్రస్తుతం తేమ పరిస్థితుల దృష్ట్యా ప్రత్తిలో వేరు తెగులు ఎండు తెగులు రాకుండా లీటర్ నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ తో పిచికారీ చేయాలని, మొక్కలు త్వరగా కొలుకోవడానికి 19.19.19 లను పిచికారీ చేయాలని రైతులకు తెలిపారు. ప్రస్తుతం రబీ సీజన్ కు సంబంధిచి రైతులకు శనగ విత్తనాలను రాయితీపై అందజేయడం జరుగుతుందని, శనగ పైరు వేసే రైతులు రైతుసేవా కేంద్రాల యందు బుక్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇడుపూరు సర్పంచ్ గారు, మండల అధ్యక్షులు రామాంజనేయులు రెడ్డి ,వీ.హెచ్.ఏ సాయిరాం,వీ.ఏ.ఏ పావనేశ్వరి, బోడపాడు నాయకులు శేఖర్ , ఇడుపూరు, బోడపాడు గ్రామాల రైతులు పాల్గొన్నారు.




## దళితుల పేరు ఎత్తే అర్హత జగన్మోహన్‌రెడ్డికి లేదు

### పల్నాడు జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతులూరి కుమార్

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 23)

మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాట్లాడుతూ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి గుంటూరు జిజిహెచ్ లో చనిపోయిన మహిళ సహనా కుటుంబ సభ్యులను పరామర్శించి రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయని అనడం చాలా హాస్యాస్పదంగా ఉందని పల్నాడు జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతులూరి కుమార్ అన్నారు.మాచర్లలో ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వంలో దళితులపై లెక్కలేనీ హత్యలు, అత్యాచారాలు చేసిన విషయం రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి తెలుసు. ముఖ్యంగా పులివెందులలో దళిత మహిళ నాగమ్మను పదిమంది కలిసి రేప్ చేసిన విషయం దేశవ్యాప్తంగా సంచలనం రేపగా ,రేపల్లె రైల్వే స్టేషన్లో మహిళపై అత్యాచారం జరగడం,దళితుడైన డాక్టర్ సుధాకర్ నీ నిర్ధాక్షణంగా చంపినప్పుడు, ఎమ్మెల్సీ అనంతబాబు తన డ్రైవర్ అయిన సుబ్రహ్మణ్యంను నిర్ధాక్షణంగా చంపి డోర్ డెలివరీ చేయడం, దుగ్గిరాల కరుణాకర్ ఆత్మహత్య లాంటి అంశాలు మా దళిత సమాజం మర్చిపోదు.కనీసం ఆరోజు హెూం మంత్రి పదవి చేసిన సుచరిత మరియు వనిత లు కూడా స్పందించకపోవడం చాలా దుర్మార్గం అని వాపోయారు.అవి చాలవన్నట్లు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు,ఎస్సీ కార్పొరేషన్ నిధులు దోసుకున్న దొంగ జగన్మోహన్ రెడ్డి కాదా అని ఎద్దేవా చేశారు.

అప్పుడు గుర్తుకు రాని మా దళితులు ఇప్పుడు గుర్తుకు వస్తున్నారా అని ఘాటుగా స్పందించారు . ప్రస్తుతం మా హెూమంత్రి అనిత రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఎక్కడ అన్యాయాలు జరిగినా వెంటనే స్పందించి 24 గంటల్లోనే న్యాయం జరిపిస్తున్నది కొనియాడారు. సొంత చెల్లి అయిన షర్మిలకు సరస్వతి సంస్థలో వాటా ఇవ్వను అని న్యాయ సంస్థలను ఆశ్రయించిన నువ్వు మహిళల గురించి మాట్లాడే హక్కు లేదు అని అన్నారు.మరొకసారి దళితుల గురించి,దళిత సమాజాన్ని గురించి మాట్లాడితే వైసీపీ ప్రభుత్వంలో దళితులకు జరిగిన అన్యాయాలకు ప్రధాన కారణమైన జగన్మోహన్ రెడ్డి ఇంటితో పాటు రాష్ట్రంలో ఉన్న వైసిపి నాయకుల ఇంటి ముందర మా దళితులు ధర్నాలు చేసి.. మిమ్మల్ని అరెస్టు చేపించడానికి మా దళితులు సిద్ధంగా ఉన్నారని వైసీపీ నాయకులను హెచ్చరించారు.



## డిగ్రీ మూడవ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయండి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 23)

నవంబర్ 5వ తేదీ నుంచి జరగవలసిన డిగ్రీ మూడవ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డివిఆర్ మూర్తికి వినతి పత్రాన్ని సమర్పించారు.. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ రాజశేఖర్ మాట్లాడుతూ గత నెల రోజుల నుంచి ప్రకాశం జిల్లాలో కురిసిన రకాల వర్షాల కారణంగా విద్యాసంస్థలకు ఎక్కువగా సెలవులు రావడం వల్ల యూనివర్సిటీ పరిధిలో ఉండే కళాశాలలో సిలబస్ పూర్తి కాలేదన్నారు. అలాగే గత నెల మొత్తం కూడా దసరా, వినాయక చవితి పండుగలు నేపథ్యంలో కళాశాలకు సెలవులు వచ్చాయన్నారు. అందువలన సిలబస్ పూర్తి కాక పోవడం వల్ల విద్యార్థులు చదవలేదు అన్నారు.. కనుక యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పరీక్షలను వాయిదా వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శ్యాం, నాయకులు బాలాజీ, సతీష్, కోటి, తదితరులు పాల్గొన్నారు.

## మూలే వారి జన్మదిన వేడుకల్లో బైరెడ్డి, దారపనేని

(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 23)

మూలే కోటిరెడ్డి, సతీమణి శ్రీదేవి దంపతుల కుమారుడు హైడ్రా పవర్ అధినేత మూలే సురేంద్ర సతీమణి నమ్రతల కుమార్తె నాగజైనిక రెడ్డి మొదటి జన్మదిన వేడుకలు విజయవాడలోని కానూరులోని వారి స్వగృహంలో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయ రామిరెడ్డి పాల్గొని చిరంజీవి నాగ జైనికా రెడ్డిని అక్షింతలు వేసి ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జైనికా రెడ్డి తాత ఎం కొండారెడ్డి, అమ్మమ్మ శివకుమారి మనవరాలి జన్మదిన వేడుకలలో పాల్గొని అక్షింతలతో నాగజైనికా రెడ్డిని ఆశీర్వదించారు. ఈ జన్మదిన వేడుకలలో వెంకటేశ్వర్‌రెడ్డి, పోలు సుధాకర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మూలే సురేంద్ర మిత్ర బృందం, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొని నాగ జై నికారెడ్డిని అక్షింతలతో ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రజా రవాణాకు రూ.1.5 లక్షల తన సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు

### నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఎరిక్షన్ బాబును అభినందిస్తున్న ప్రజలు





**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, అక్టోబర్ 23)**

యర్రగొండపాలెం నుంచి త్రిపురాంతకం గుంతలమయమైన రోడ్డుకు మరమ్మతులు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు చేయించారు. త్వరలోనే రోడ్డు వేయించేందుకు కృషి చేయనున్నారు. 5 ఏళ్ల కాలంలో త్రిపురాంతకం రోడ్డుకు తట్ట మట్టి వేయలేని వైసీపీ ప్రభుత్వం, ప్రజల అవసరాలను తీర్చేందుకే నేనున్నానంటూ గుంతలమయమైన త్రిపురాంతకం రోడ్డుకు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సొంత నిధులతో మరమ్మతులను చేయించారు. ఈ రోడ్డు ద్వారా ప్రయాణిస్తున్న వేలాది వాహనదారులకు ఉపశమనం లభించిందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వారం రోజుల క్రింద ఆ రోడ్డు వైపు పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొని రోడ్డు పరిస్థితిపై ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వెంటనే స్పందించి 1.5 లక్షల తన సొంత నిధులతో టీడీపీ నాయకులు దగ్గర ఉండి మరి రోడ్డుకు మరమ్మతులు చేయించారు. దీంతో పట్టణ ప్రజలు ఎరిక్షన్ బాబుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మండల టీడీపీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, పట్టణ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# గుంటూరు రేంజ్ జైళ్ళ యూనిట్ అధికారుల సమావేశం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 23)**

జిల్లా జైలు ఒంగోలులో గుంటూరు రేంజ్ జైళ్ళ యూనిట్ అధికారుల రివ్యూ సమావేశం బుధవారం నిర్వహించారు. జైళ్ళ ఉపశాఖాధికారి (డీఐజీ), గుంటూరు రేంజ్, గుంటూరు డాక్టర్ ఎం వరప్రసాద్, జిల్లా జైలు, ఒంగోలుకు రావడంతో జైలు పర్యవేక్షణాధికారి పి వరుణా రెడ్డి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. తదుపరి గుంటూరు రేంజ్ లోని యూనిట్ అధికారులు అందరితో సమావేశమై జైళ్ళ నిర్వహణ, భద్రత తదితర విషయాల గురించి చర్చించి తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమం నందు గుంటూరు రేంజ్‌లోని నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, కృష్ణ, ఏలూరు జిల్లాల జైలు అధికారులు పాల్గొన్నారు.

# శివారు కాలనీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

### సిపిఐ ఒంగోలు నగర సమితి డిమాండ్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 23)**

ఒంగోలు నగర పాలక సంస్థ పరిధిలోని 41వ డివిజన్లో నివాసం ఉంటున్న సరళాదేవి నగర్ కాలనీ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ ఒంగోలు నగర సమితి డిమాండ్ చేసింది. సిపిఐ ఆధ్వర్యంలో ఒంగోలు నగర మున్సిపల్ కమిషనర్ బుధవారం వినతిపత్రం అందజేశారు. గతంలో సరళ దేవి నగర్ కు ఒంగోలు నగర పాలక సంస్థ , మరుగుదొడ్ల నిర్మాణం, గ్రావెల్ రోడ్లను ఏర్పాటు చేశారు అన్నారు. అయితే ఇప్పటికే ఏళ్లకు ఆస్తి పన్ను వేయటం లేదన్నారు. వెంటనే ఆస్తి పండు వేసిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ను కోరారు. అలాగే కాలనీ దగ్గరలో నిర్మించిన మరుగుదొడ్ల సముదాయాన్ని పునరుద్ధరణ చేయాలన్నారు. పారిశ్రామిక వాడకు దగ్గరలో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్ నుండి పైపులైన ద్వారా తాగునీరు అందించాలని కోరారు. కాలనీలో అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని, కాలనీలో వచ్చేస్తాడు అనేక సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పుటూరి ప్రకాశ రావు, ఎస్డి సర్దార్, కైలా అజయ్, టి ఆనందరావు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఆటల పోటీలు విద్యార్థులలో మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

### ఏకేయూ ఉపకులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 23)**

ప్రస్తుత కంప్యూటర్ కాలంలో ఆటల పోటీలు అనేవి విద్యార్థినీ విద్యార్థులలో చదువు తోబాటు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలుగజేస్తాయని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి అన్నారు. బుధవారం ఒంగోలులోని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల ప్రాంగణం నందు జరిగిన ఏ.కే.యూ అంతర కళాశాలల టోర్నమెంట్ పోటీలను ఆయన ఏ.కే.యూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజమోహన్ రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలా మణి, సి.డి.సి డీన్ ప్రొఫెసర్ సోమ శేఖర, ఏ.కే.యూ. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ.దేవీ వర ప్రసాద్ తదితరులతో కలిసి ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వి.సి.ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల యందు కూడా విద్యార్థులు ఆసక్తిని కనపరచాలని సూచించారు. అంతేకాకుండా క్రీడలు ప్రతి ఒక్కరి లోనూ మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తాయని, ఉన్నత స్థాయి చదువుల కోసం కృషి చేస్తున్న విద్యార్థులకు స్పోర్ట్స్ కోటా కింద అడ్మిషన్లు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యం విషయంలో ఎంతగానో ఉపయోగ పడతాయని, వీటి ద్వారా దేహదారుఢ్యం కూడా పెంపొందుతుందని ఏ.కే.యూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు అభిప్రాయ పడ్డారు. ఈ పోటీల ప్రారంభానికి హాజరైన వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలా మణి మాట్లాడుతూ ఆటల పోటీల ద్వారా ఐకమత్యం, క్రీడా స్ఫూర్తి ప్రతి ఒక్కరి లోనూ ఎంతగానో పెంపొందుతుందని అయితే ఈ ఆటల పోటీలలో గెలుపోటములు సహజమేనని అన్నారు.బుధవారం తైక్వాండో (మెన్,ఉమెన్),ఫెన్సింగ్ (మెన్, ఉమెన్) పోటీలను ఘనంగా నిర్వహించారు..బుధవారం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన పోటీలకు వివిధ కళాశాలల నుంచి క్రీడాకారులు పాల్గొన్నట్లు ఏ.కే.యూ.ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ దేవీ వర ప్రసాద్ విలేఖర్లకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.కే.యూ ఎన్.ఎస్.ఎస్.విభాగం సమన్వయ కర్త డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్, సోషల్ వర్క్ విభాగం హెచ్.ఓ.డి. డాక్టర్ పిల్లి. వెంకట్రావు,ఇంజనీరింగ్ విభాగం ఇన్చార్జి డాక్టర్ ఆర్.శ్రీనివాస్,ఉలవపాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ గంటా సాయి సురేష్ లతో బాటు ఆంధ్ర కేసరి యూనివర్శిటీ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది,ఆంధ్ర కేసరి యూనివర్శిటీకి చెందిన ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఇంటర్ యూనివర్శిటీ టోర్నమెంట్ పోటీలలో పాల్గొనే క్రీడాకారుల ఎంపిక కార్యక్రమాన్ని లాంఛనంగా నిర్వహించారు. 54 కిలోల తైక్వాండో మెన్ విభాగంలో జి.భాస్కర్, 63 కిలోల విభాగంలో ఎం.రంజిత్, తైక్వాండో ఉమెన్ 57 కిలోల విభాగంలో కే.గిరిజా రెడ్డి, 62 కిలోల విభాగంలో ఎం. శైలజ, ఫెన్సింగ్ మెన్ విభాగంలో కే.నోవీన్ కుమార్ రెడ్డి, ఉమెన్ విభాగంలో ఆర్.విజయ లక్ష్మి తదితరులు ఆంధ్ర కేసరి యూనివర్శిటీ తరుపున ఇంటర్ యూనివర్శిటీ టోర్నమెంట్ కు ఎంపికయ్యారు. తైక్వాండో ఇంటర్ యూనివర్శిటీ టోర్నమెంట్ పోటీలు నవంబర్ 6వ తేదీ నుంచి 9వ తేదీ వరకు అమృతసర్ లోని గురునానక్ దేవ్ యూనివర్శిటీ లోనూ, ఫెన్సింగ్ పోటీలు నవంబర్ 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జమ్మూ లోని యూనివర్శిటీ ఆఫ్ జమ్మూ నందు నిర్వహించ నున్నట్లు ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ. దేవీ వర ప్రసాద్ బుధవారం సాయింత్రం విలేఖర్లకు తెలిపారు.

ఆంధ్ర కేసరి యూనివర్శిటీ తరుపున ఇంటర్ యూనివర్శిటీ టోర్నమెంట్ పోటీలకు ఎంపికైన క్రీడా కారులను ఏ.కే.యూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాజ మోహన్ రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలా మణి, సి.డి.సి.డీన్ ప్రొఫెసర్ జి సోమ శేఖర, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ. దేవీ వర ప్రసాద్, ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ తదితరులు హృదయ పూర్వకంగా అభినందించారు.

బుధవారం జరిగిన పోటీలకు సెలక్షన్ కమిటీ సభ్యులుగా ఉలవపాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ గంటా సాయి సురేష్, తైక్వాండో విభాగం రాష్ట్ర స్థాయి సభ్యులు షేక్ సలాం తదితరులు వ్యవహరించారు.

# అక్రమ నిర్మాణంపై టీడీపీ వాళ్ళ కుట్రలను బహిర్గతం చేసిన 13 డివిజన్ కార్పొరేటర్ ఊటుకూరు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 23)**

నెల్లూరు 13వ డివిజన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు. టీడీపీ వాళ్ళు ఏర్పాటు చేయబోయిన అక్రమ నిర్మాణం గురించి ప్రశ్నించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పై,నగర నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పై ఉచ్చి భువనేశ్వర ప్రసాద్ మాట్లాడడం పై మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ నేతలు 13 డివిజన్‌లో రాజకీయ విద్వేషాలు రేపే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. 13 డివిజన్లో తెలుగుదేశం పార్టీకి నాయకులు కరువై వేరే డివిజన్ నుంచి నాయకులను అరువు తెచ్చుకొని మాట్లాడించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. టిడిపి నాయకులు ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్ ప్రెస్ మీట్ పెట్టి 13 డివిజన్ యొక్క వాస్తవ పరిస్థితులు తెలుసుకొని మాట్లాడుంటే బాగుండేది అన్నారు. 13వ డివిజన్ గ్యాస్ గోడౌన్ పార్క్ వద్ద తెలుగుదేశంపార్టీ నేతలు చేస్తున్న అక్రమ నిర్మాణం పై ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, తాము కలిసి కమిషనర్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లిన తర్వాత తెలుగుదేశంపార్టీ నాయకులు అర్థాంతరంగా అక్కడ గోతులను పూడ్చివేసి జెండా దిమ్మె నిర్మాణం కోసం పనులు చేపట్టడం జరిగిందన్నారు. జెండా దిమ్మె నిర్మాణం కోసమే అయితే పెద్ద ఎత్తున గోతులు తీసి అర్ధరాత్రి నిర్మాణం సాగిస్తారా, తెలుగుదేశం పార్టీ దీనికి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. మంత్రి నారాయణ నెల్లూరు సిటీని హై ఫై సిటీగా మారుస్తానని చెప్పి, నేడు లిక్కర్ సిటీగా మార్చేశాడని అన్నారు. ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తే బాగుంటుందన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు శంకర్‌రెడ్డి, శేషు, మురళి, లక్ష్మయ్య, నీలిమ్ కుమార్, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్



**(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, అక్టోబర్ 23)**

సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ హాజరత్తయ్య సూచన మేరకు టంగుటూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లకు బుధవారం పోలీస్ స్టేషన్ కు పిలిచి ఎస్ఐ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ రౌడీ షీటర్లు సరైన ప్రవర్తన కలిగి ఉండాలని, ఎటువంటి గొడవలకు వెళ్లకూడదని గొడవలు జరుగుతుంటే ఆ పరిసర ప్రాంతాల్లో ఉండకూడదని చట్టా వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రీసర్వేలో 47 అర్జీలు

**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, అక్టోబర్ 23)**

మండలంలో రీసర్వే జరిగిన గ్రామాలలో, రీ సర్వే వలన కలిగిన ఇబ్బందులను తెలుసుకొని, వారి నుండి అర్జీలు స్వీకరించేందుకు ఈ నెల 23వ తేదీన రీ సర్వే లో వచ్చిన సమస్యలు గురించి నీలకంఠా పురం గ్రామం లో తహశీల్దార్ దిలీప్ కుమార్ ఆధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. మొత్తం స్వీకరించిన అర్జీలు 47 అని చెప్పారు. పట్టాదారు పేరు నమోదుకు 8, జాయింట్ ఎల్‌పీఎంలో ఉండి పట్టాదారు పేరు నమోదుకు 21, జాయింట్ ఎల్‌పీఎంలు 9, విస్తీర్ణములు తేడా 8, పేరు తప్పుగా నమోదు అయినందున దరఖాస్తులు 1 అర్జీలు స్వీకరించడం జరిగింది. గ్రామ సభకు తహసిల్దార్ దిలీప్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ కె కేశవ కిషోర్ కుమార్‌రెడ్డి, సర్వేయర్ కాకర్ల రమణయ్య, గ్రామ సర్వేయర్లు డి లక్ష్మీనారాయణ, వై శ్రీనివాసరెడ్డి, బి బాలకృష్ణయ్య, గ్రామ రెవెన్యూ అధికారి నాగార్జున, గ్రామస్తులు పాల్గొన్నారు.





# నెల్లూరు నగరంలో ఇళ్ల మధ్య మద్యం దుకాణం



## పెల్లుబికిన మహిళల నిరసనలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 23)

నెల్లూరు 16 వ డివిజన్ జగదీష్ నగర్ లో జాతీయ రహదారి వద్ద మద్యం షాపు ఏర్పాటును.. నిరసిస్తూ స్థానిక మహిళలు ధర్నా చేపట్టారు. మహిళలు చేస్తున్న ధర్నాకు మద్దతుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వైసిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అక్కడకి వెళ్లి మహిళలతో కలిసి ధర్నాలో పాల్గొని వారికి సంఘీభావం తెలియజేశారు. వారి కష్టాలలో వారితో కలిసి నడిచేందుకు సిద్ధంగా ఉంటామని, వారి పోరాటానికి అండగా ఉంటూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు తెలియజేస్తుందని తెలిపారు . ఈ సందర్భంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ తీసుకువచ్చిన మద్యం పాలసీ వలన మద్యం షాపులు సంఖ్య పెరిగిపోతున్నాయని అధిక సంఖ్యలో ఇళ్ల మధ్య మద్యం షాపులు ఏర్పాటు చేయడాన్ని ప్రజలు నిరసిస్తూ.. ఎక్కడికక్కడ మహిళలు.. రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. జగదీష్ నగర్ లో 100 కుటుంబాలు ఉండే జనావాసాలు మరియు స్కూల్ మధ్య.. మద్యం షాపు ఏర్పాటు చేయడం.. చాలా ఇబ్బందిగా ఉందని అన్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ మెడికవర్ హాస్పిటల్ జాతీయ రహదారి కూడలి వద్ద.. మద్యం షాపు ఏర్పాటు చేస్తే.. అటు స్థానిక మహిళలు, విద్యార్థులు ఎంతో ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రోజుకు 2000 మంది వరకు వేచి ఉండే అతి సున్నితమైన ఈ జాతీయ రహదారి కూడలి లో మద్యం షాపు ఏర్పాటుతో ప్రమాదాలు పెచ్చు మీరే అవకాశం ఉందని అన్నారు. మద్యం షాపులకు తాము కానీ తమ పార్టీ కానీ వ్యతిరేకం కాదని.. ప్రజలకు ఇబ్బంది లేని చోట మద్యం షాపు ఏర్పాటు చేసుకుంటే ఎవరికీ నష్టం లేదని పేర్కొన్నారు. నిత్యం రద్దీగా ఉండే జగదీష్ నగర్ జాతీయ రహదారి వద్ద రాత్రి ఏడు గంటల నుంచి ఉదయం 7 గంటల వరకు 200 బస్సుల్లో ఎంతోమంది ఇక్కడి నుంచి రాక పోకలు చేస్తుంటారని అన్నారు. ఇప్పటికైనా మంత్రి నారాయణ గారు స్థానిక ప్రజల ఇబ్బందులను గుర్తించి.. ఈ ప్రాంతంలో మద్యం షాపు ఏర్పాటును విరమించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, స్థానిక నాయకులు సగిల జయరామిరెడ్డి, మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుస్సేని, కార్పొరేటర్లు వేలూరు మహేష్, ఊటుకూరు నాగార్జున, జయలక్ష్మి, వైసిపి నాయకులు నేతాజీ సుబ్బారెడ్డి, అబ్దుల్ మస్తాన్, మా భాషా, ఎస్దాని, కరిముల్లా, ప్రభాకర్, పెద్ద ఎత్తున స్థానికులు పాల్గొన్నారు.





## ది బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా

### ప్రకాశం జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 23)

ది బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా– ప్రకాశం జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టీబీఎస్ఐ – ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఈ మహేష్ నాగ అధ్యక్షత వహించగా, ఏపీటీబీఎస్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై. హరి బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కేకే బోధి, టీబీఎస్ఐ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఈ నాగేశ్వరరావు, టీబీఎస్ఐ ప్రకాశం జిల్లా అడ్వైసరీ ప్రెసిడెంట్ గురవయ్య ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గురించి మాట్లాడుతూ ఒంగోలు కేంద్రంగా నవంబర్ 24 ఆదివారం 2024న 68 వ బౌద్ధ దమ్మ దీక్ష ఉత్సవం జరగనున్నందున రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది తరలివచ్చి ఈ ఉత్సవాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.. ఈ కార్యక్రమానికి బీటీపీ రాష్ట్ర నాయకులు పి. వెంకట్రావు , బి.నాగేంద్ర వదన్,డాక్టర్ సుధాకర్, జి. సుధీర్ ,డీఈ డీపీఆర్ సుధాకర్, జి. హరిప్రసాద్, రంగారావు, జి. నాగేశ్వరరావు, బి.రాజేష్, సీహెచ్ బాబు, కె.అజయ్ బాబు,కె. రామకృష్ణ, కె. అనిల్, యు. ఆనంద్ సాయి, కె. శ్రీనివాసులు,జి రామాంజనేయులు, డి.ప్రకాశం, జాలరామయ్య, ప్రేం చంద్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించిన ప్రకాశం పోలీసులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 23)

జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా జిల్లాలోని పలు సబ్– డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు "సైబర్ నేరాల నివారణలో యువత పాత్ర" పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. జిల్లాలోని వివిధ పాఠశాలలలో నుంచి విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ పోటీలలో పాల్గొన్నారు. విద్యార్థిని, విద్యార్దులలో ఉన్న ప్రతిభను వెలికితీయు ఉద్దేశ్యంతో, వీరికి పోలీస్ శాఖ పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కల్పించుట, పోలీస్ శాఖ పట్ల మంచి దృక్పథం, స్ఫూర్తి కల్పించే సదుద్దేశంతో ఈ కార్యక్రమమును జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. సమాజ శ్రేయస్సు, భద్రతల కోసం పోలీసులు అందిస్తున్న సేవలు, త్యాగాలను వివరించారు. పోలీసుల సేవలు, దైనందిన విధులు, త్యాగాలు పట్ల అవగాహన చేసుకోవడం, గుర్తించడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు.







## సింగరాయకొండలో ప్రత్యేక ఆధార్ క్యాంప్‌లు

### సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో డి జయమని పిలుపు

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, అక్టోబర్ 23)

మండల పరిధిలోని ఈ నెల 22వ తేదీ నుంచి 25వ తేదీ వరకు నూతనంగా ఆధార్ సెంటర్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు సింగరాయకొండ మండల ఎంపీడీవో డి.జయమణి పిలుపునిచ్చారు. 22వ తేదీ నుంచి జరగబోతున్న ఈ క్యాంపులు గ్రామాల పంచాయతీ పరిధిలో సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు మూలగుంటపాడు గ్రామంలో 22 నుంచి 25వ తేదీ వరకు 22, 23వ తేదీల్లో శానంపూడి గ్రామంలో 24వ తేదీ కనుమల్ల గ్రామంలో 25వ తేదీ సోమరాజు పల్లి గ్రామములో ప్రత్యేకంగా ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మండల ఎంపీడీవో డి జయమని ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్ కార్డులు లేని వారు కార్డు ఉండి పేర్లు తప్పు పడి ఉంటే ఆయా కుటుంబ సభ్యుల వారు ఆయా గ్రామపంచాయతీలలో జరుగుతున్న ఆధార్ సెంటర్‌ల వద్దకు వెళ్లి సద్వినియోగం చేసుకోవాలని ఆమె మండల ప్రజలకు పిలుపునిచ్చారు

## నెల్లూరు నగరంలో ఘనంగా హీరో ప్రభాస్ జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 23)





ఈ నెల23న సినీ హీరో రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదిన వేడుకలు నెల్లూరు నగరంలోని ముత్తుకూరు రోడ్డు సెంటర్లో ప్రభాస్ నెల్లూరు జిల్లా అభిమాన సంఘాల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభాస్ అభిమాన సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షుడు విజయ్ మాట్లాడుతూ మా హీరో ప్రభాస్ రాబోయే రోజుల్లో కూడా మరెన్నో మంచి మంచి పాత్రను పోషించే సినిమాల్లో నటించాలని మేము ఎల్లప్పుడూ ఆయనని ఇలాగే ఆదరించాలని ఆకాంక్షిస్తున్నాము. ఈ సందర్భంగా భారీ కేక్ కటింగ్ ,పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు

## శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఫీల్డ్ అసిస్టెంట్లు



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, అక్టోబర్ 23)**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నూతనంగా ఇటీవల కాలంలో బాధ్యతలు చేపట్టిన పెద్దారవీడు ,దోర్నాల మండలాల ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీడి నిర్మలా దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టవలసిన పనులు గురించి, వేతన దారులకు పనులు కల్పించే విషయాలపై , కూలీలకు సంబంధించిన టాస్క్ రెట్లు గురించి వివరించారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాలలో ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జాన్ సుందరం, ఏపీఓ మంత్రు నాయక్,క్లస్టర్ ట్రైనింగ్ అధికారి శాంసన్ , రిసోర్స్ పర్సన్ అనిల్ కుమార్ ,క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు..

## చేతులు శుభ్రంగా ఉంచుకోవడంతో రోగాలు దరి చేరవు

### సార్ద్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ టీ లక్ష్మి ఆధ్వర్యంలో కెజిబివిలో అవగాహన కార్యక్రమం





**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, అక్టోబర్ 23)**
మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో డెటాల్ బనేగా స్వస్తి ఇండియా కార్యక్రమంలో భాగంగా గ్రామాలయ , సార్డ్ సంస్థ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ టీ లక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థినులకు డెటాల్ హ్యాండ్ వాషింగ్ క్యాంపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ టీ లక్ష్మి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినిలు ప్రతిరోజు భోజనం చేసే ముందు చేతులు శుభ్రంగా ఉంచుకోవడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. అనంతరం పిల్లలకి డెటాల్ సబ్బులు అందించడం జరిగింది. సర్టిఫికెట్ కూడ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లిల్లి ప్రకాశ వాణి, ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## సైదాపురంలో శ్రీ పోలేరమ్మ జాతర మహోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 23)**
సైదాపురంలో శ్రీ పోలేరమ్మ జాతర అత్యంత వైభవంగా జరుగుతోంది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు. జాతర సందర్భంగా సైదాపురం బస్టాండు సమీపంలో ఉన్న కాళ్ళ రెడ్డి నివాసం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు విరివిగా పాల్గొని జయప్రదం చేశారు.దాతలుగా కాళపరెడ్డి, శేషమ్మ, కరుణాకర్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, మాదవి,శాంతి వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

# వివేకానంద హై స్కూల్లో మోడరన్ కంటి ఆసుపత్రి సిబ్బంది పరీక్షలు

### స్కూల్ కరస్పాండెంట్ కె మాల్యాద్రి ఆధ్వర్యంలో బాల, బాలికలకు ఉచితంగా కంటి చికిత్సలు



**(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, అక్టోబర్ 23)**
మండలంలోని మూలగుంటపాడు గ్రామపంచాయతీ పరిధిలో వివేకానంద హై స్కూల్లో బుధవారం స్కూల్ కరస్పాండెంట్ కే మాలాద్రి ఆధ్వర్యంలో బాల, బాలికలకు ఉచితంగా మోడరన్ కంటి ఆసుపత్రి సిబ్బంది కె మాలాద్రి సమక్షంలో కంటిచూపు విషయములో పరీక్షలు నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ కే మాల్యాద్రి విద్యార్థిని, విద్యార్థుల పట్ల చూపుతున్న శ్రద్ధ పై తల్లిదండ్రులు ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మోడరన్ కంటి ఆసుపత్రి వైద్యులు బాల, బాలికులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రధానంగా క్యారెట్, బొప్పాయి, గుమ్మడి, పాలు, పండ్లు కచ్చితంగా ప్రతి రోజు తీసుకున్నట్లైతే కంటిచూపు నివారణకు పూర్తిస్థాయిలో నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడరన్ కంటి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా జ్యూయలర్స్ షాపు ప్రారంభోత్సవం



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 23)**
నెల్లూరు నగరంలోని చిన్న బజార్ సెంటర్ లోని మండపాల వీధిలో చిన్ని శ్రీనివాసులు శెట్టి జ్యూయలర్స్ షాపు నూతన ప్రారంభోత్సవము బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చిన్ని శ్రీనివాసులు శెట్టి విలేకరులతో మాట్లాడుతూ మా పూర్వీకుల నుంచి మా కుటుంబ సభ్యులందరూ ఇదే వ్యాపారం నిర్వహిస్తున్నాము అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఈరోజు కొత్తగా దుకాణం మార్చబడినది అని చెప్పారు, దీపావళి పండుగ సందర్భంగా దుకాణం వద్ద బంగారం కొనుగోలు చేసిన కస్టమర్లకు ఎంత బంగారం కొనుగోలు చేస్తారు అంత అంత వెండి ఉచితముగా ఇవ్వబడును అని తెలిపారు. ఇది మా పూర్వీకుల దుకాణం మా తండ్రిగారు ఈ పట్టణంలో గత 50 సంవత్సరాలుగా ఇదే వ్యాపారంలో ఉండి దుకాణం నిర్మించారని అతనికి దీటుగా ఈ దుకాణం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పట్టణ ప్రముఖ వైశ్యులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మేనకూరు వద్ద రోడ్డు ప్రమాదం



**(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, అక్టోబర్ 23)**
మండలంలోని మేనకూరు గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పెళ్లకూరు గ్రామానికి చెందిన పాస్టర్ జాన్పాల్ బైక్, నాయుడుపేటకు చెందిన వీర రాఘవులు బైకు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలు కాగా నాయుడుపేట వైద్యశాలకు తరలించారు. సీఐ బాబి బాధితులతో మాట్లాడి వివరాలు తెలుసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# చిల్లచెట్లలో గుర్తు తెలియని శవం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 23)**
ఇస్లాంపేట వీఆర్వో దేవరకొండ వాణి ఇచ్చిన రిపోర్ట్ మేరకు బిలాల్ నగర్ 5వ లైన్ లో చిల్ల చెట్లలో ఒక గుర్తు తెలియని మగ మనిషి శవం పడి ఉంది. ఒంగోలు తాలుకా పోలీస్ వారు వెళ్లి పరిశీలించగా చనిపోయిన వ్యక్తి పొడవు సుమారు 5.9 నలుపు రంగు ఉండి నలుపు షర్టు ధరించి ఉన్నాడు. అతని వయస్సు సుమారు 45 - 50 సంవత్సరాలు ఉండవచ్చున్నారు. ఈ ఫోటోలలో చనిపోయి ఉన్న వ్యక్తిని గుర్తించిన యడల ఒంగోలు తాలుకా సీఐ సెల్ 9121102127, ఎస్ఐ 9121104779 ఒంగోలు తాలుకా పోలీస్ స్టేషన్ 08592 - 232407 ఫోన్ నంబర్లు కు తెలియజేయాలన్నారు.

# విద్యుత్ శాఖ ఏఈగా ఏరువా నాగేంద్ర రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, అక్టోబర్ 23)**
మండలం విద్యుత్ శాఖ నూతన ఏ ఈ గా బుధవారం ఏరువా నాగేంద్ర రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఇక్కడ పనిచేస్తున్న రమేష్ బదిలీపై వెళ్లారు. అనంతరం ఏఈని అధికారులు బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు జీ.వి సత్యనారాయణ, వై.డి పాడు ఎంపీటీసీ పాపిరెడ్డి, తెలుగుదేశం నాయకులు కోలగట్ల సత్యనారాయణ రెడ్డి, నాగార్జునరెడ్డి, వెంకట నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ మాగుంటను కలిసిన గృహనిర్మాణ శాఖ కార్యదర్శి శ్రీనివాస్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 23)**
ఢిల్లీలో గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ చైర్పర్సన్ మాగుంట శ్రీనివాసులురెడ్డిని గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీనివాస్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్ కటికితల శ్రీనివాస్‌లు ఉన్నారు.



# స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపి మాగుంట

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 23)**
ఢిల్లీలో పార్లమెంటు హౌస్ అనుబంధ హాలులో గృహ మరియు పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ హోదాలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి రెండవ సమావేశాన్ని కమిటీ సభ్యులతో నిర్వహించారు. మొదట కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ కార్యదరి శ్రీనివాస్ ఆర్ కటికితల మాగుంట శ్రీనివాసులురెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఈ సమావేశంలో కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖకు సంబంధించిన సంస్థలు ,కార్యాలయాల పనితీరుపై, 2024-25 సంవత్సరానికి గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ నుండి 2024-25 సంవత్సరానికి కావలసిన నిధులు మంజూరు అంశపై కమిటీ సభ్యులతో చర్చలు జరిపారు.





# అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మెగా రక్తదా శిబిరం

### సీఐ సురేష్

**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, అక్టోబర్ 23)**
గిద్దలూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఈ నెల 25వ తేదిన శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి నిర్వహించు మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ విజ్ఞప్తి చేశారు. పోలీసుల అమరవీరుల సంస్కరణ దినోత్సవం పురస్కరించుకొని ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అత్యవసర సమయంలో రక్తం అవసరమై ఇబ్బందులు పడే వారిని దృష్టిలో ఉంచుకొని యువకులు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని సీఐ సురేష్ యువతకు సూచించారు. రక్తదానం చేయాలనుకునే వారు గిద్దలూరు పోలీస్ స్టేషన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.



# వెంకటగిరిలో ఘనంగా అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం



## పాల్గొన్న ఎమ్మెల్యే కోరుకొండ్ల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్

(షణ్ముఖ వెలుగు, వెంకటగిరి ఇన్‌చార్జి, అక్టోబర్ 23)

వెంకటగిరి పట్టణంలోని పాత ఎమ్మార్వో కార్యాలయ ఎదురుగా ఉన్న పాత అన్న క్యాంటీన్ స్థానిక ఎమ్మెల్యే కోరుకొండ్ల రామకృష్ణ ,జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా అన్న క్యాంటీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటగిరి శాసనసభ్యులైనా కురుకొండ రామకృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటైనా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మూతపడడం తెలిసిందే బల్లి తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడంతో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్ లాను ఐదు సంవత్సరాల తర్వాత ప్రారంభిస్తున్న తరుణంలో ఈ సందర్భంగా వెంకటగిరిలో కూడా ప్రారంభించడం సంతోషంగా ఉందని వ్యక్తం చేశారు. అన్న క్యాంటీన్ నందు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం, రాత్రి భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. 2019 నుంచి 2020 వరకు తెలుగుదేశం పార్టీ అధికారం లేకపోవడం వల్ల నా సొంత నియోజకవర్గమైన వెంకటగిరి రాపూరు నా సొంత నిధులతో 400 రోజులు అన్నా క్యాంటీన్ ని నిర్వహించాను. మళ్లీ తిరిగి తెలుగుదేశ ప్రభుత్వ అధికారం రావడంతో మళ్లీ వెంకటగిరిలో నూతనంగా అన్న క్యాంటీన్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఓపెన్ చేయడం సంతోషం ఎమ్మెల్యే వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం ఎంతో అద్భుతంగా ఉందని జిల్లా కలెక్టర్ కూడా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు





# 25,26 తేదీల్లో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు

## బి పద్మావతి నెల్లూరు జిల్లాలో పర్యటన

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 23)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి. పద్మావతి ఈనెల 25, 26 తేదీలలో నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఓ ప్రకటనలో తెలిపారు. పిల్లలతొ డ్రగ్స్ అక్రమ రవాణాను నిరోధించడం గురించి జిల్లాలో అమలవుతున్న విధానాలను వారు పరిశీలిస్తారని తెలిపారు. 25వ తేదీ ఉదయం 6 గంటలకు మంగళగిరి నుండి బయలుదేరి ఉదయం 10 గంటలకు నెల్లూరు చేరుకుంటారు. ఉదయం 11 గంటల నుండి 2 గంటల వరకు మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. భోజనానంతరం 3 గంటల నుండి 5 గంటల వరకు బీసీ, సాంఘిక సంక్షేమం, గిరిజన హాస్టల్ వార్డెన్స్ మరియు అధికారులతో సమీక్షిస్తారు. 26వ తేదీ ఉదయం 10:30 గంటల నుండి 1:30 గంటల వరకు విద్యా శాఖలోని అన్ని విభాగాల అధికారులు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తో సమీక్షిస్తారు. మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు స్థానికంగా ఉన్న హాస్పిటల్స్, సచివాలయాలను సందర్శిస్తారు.

# కస్తూర్బా పాఠశాలకు వసతులు కల్పించాలి

## కలెక్టర్‌ని కోరిన ఎంపీపీ గాయం సావిత్రి



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, అక్టోబర్ 23)

ఒంగోలులో నిర్వహించిన ప్రకాశం జిల్లా పరిషత్ సర్వసభ సమావేశంలో హనుమంతునిపాడు ఎంపీపీ గాయం సావిత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మండలంలోని కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులకు కావలసిన హాస్టల్ వసతి మరియు కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు గురించి కలెక్టర్ కు వినవించారు.

# షాదీ ఖానాకు నిధులు కేటాయించండి

## పట్టణ టిడిపి అధ్యక్షుడు ఖాజా రంతుల్లా, జనసేన నాయకులు



(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 23)

పామూరు పట్టణం నందు ఇరువురు రోడ్ లోని ముస్లిం షాది ఖానా అభివృద్ధికి నిధులు కేటాయించాలని పట్టణ అధ్యక్షులు ఖాజా రంతుల్లా కోరారు. ఈ మేరకు టిడిపి మైనార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఈవో జీవి అరవింద పంచాయతి కార్యదర్శిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులో పాల్గొన్న టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 23)

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని గొల్లకందుకూరు గ్రామంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రెవెన్యూ శాఖలో ఆన్‌లైన్ ట్యాంపరింగ్, రికార్డుల తారుమారుపై అధికారులు గ్రామస్థాయిలో ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరిస్తారు. గత వై.సి.పి. ప్రభుత్వ పాలనలో రెవెన్యూ పరంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు, గ్రామస్థాయిలో జరిగే రెవెన్యూ సదస్సుల్లో రెవెన్యూ అధికారులు పాల్గొని, సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ తహసీల్దార్ లాజరస్, గొల్లకందుకూరు సర్పంచ్ దొరసానమ్మ, సజ్జాపురం సర్పంచ్ నారాయణ, ఉప సర్పంచ్ సూరేపల్లి కొండయ్య టిడిపి నాయకులు శివా రెడ్డి, దయాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సిద్దారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, వేమయ్య, తొడేటి మురళి, నారాయణ, చింతగింజల శ్రీనివాసులు, బుజ్జి రెడ్డి, మహేంద్ర, అశోక్, గుడి మస్తానయ్య, వెంకటేశ్వర్లు, పెంచలయ్య, నరేష్, అయ్యప్ప, రాముడు, దినేష్, టి .ప్రసాద్, వెంకటేష్, బి.సుధాకర్, ప్రసాద్, నరసయ్య, పాశం గోపాలయ్య, యరగల క్రిష్టయ్య, హాజరత్తయ్య, పెంచలయ్య, పోలయ్య, తిరుపతయ్య, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# వేములపాటిని కలిసిన ఏఎస్ పేట మడల కన్వీనర్ సయ్యద్ అక్బర్ బాషా



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 23)

రాష్ట్ర టిడ్కో చైర్మన్, జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీక్కో చైర్మన్ గా ఎన్నికైన తర్వాత ఈరోజు విజయవాడలోని టీడీకో ఆఫీస్ నందు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నేత ,ఏఎస్ పేట మడలం కన్వీనర్ సయ్యద్ అక్బర్ బాషా,ఆయనను మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపార. ఈ సందర్భంగా సయ్యద్ అక్బర్ బాషా, వేములపాటి అజయ్‌ని సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు హరి, భాను చంద్ర,యూ.శ్రీనివాసులు,చంద్ర రెడ్డి పాల్గొన్నారు.

# వీరరాంపురం పై అధికారుల వివక్ష

## - గత పదేళ్లుగా దళితపేట అభివృద్ధి నోచుకోని వైనం - సిపిఎం మండల నాయకులు బడుగు వెంకటేశ్వర్లు

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, అక్టోబర్ 23)

మండలంలోని వీరరాంపురం గ్రామంలో గత పది సంవత్సరాలుగా దళితపేట అభివృద్ధి పట్ల అధికారులు అధికారములో ఉన్న రాజకీయ పార్టీలు నాయకులు తీవ్రమైనటువంటి వివక్షను ప్రదర్శిస్తున్నారని సిపిఎం మండల నాయకులు బడుగు వెంకటేశ్వర్లు ఆరోపించారు. వీరరాంపురం గ్రామంలో బుధవారం పరిశీలన చేయడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాలుగా దళిత పేటకు పోయేటువంటి రోడ్డు గుంతలమైందని రాకపోకలకు తీవ్రంగ అంతరాయం కలుగుతుందని రెండు నుంచి మూడు అడుగుల లోతులో గుంతలు ఏర్పడ్డాయని, ఈ రోడ్డును అభివృద్ధి చేయుటకు గత పదేళ్ల క్రితం శంకుస్థాపన చేయగా గత ఐదు సంవత్సరాల క్రితం చిప్స్ తోలి వదిలేసారని వివరించారు. ప్రస్తుతం వరుస వర్షాల యొక్క ప్రభావంతో తీవ్రస్థాయిలో గుంతలు ఏర్పడి పెద్దపెద్ద నీటి కుంటలుగా మారినాయి అన్నారు . దళిత పేటలో డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో ఎల్లమధ్య నీరు నిలబడి మురికి కోపంగా మారి దోమలు ఈగలు దుర్వాసన వస్తుందన్నారు. అయినప్పటికీ స్థానిక పంచాయతీ అధికారులు గాని ,ప్రజా ప్రతినిధులు గాని మండల స్థాయి అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు గాని, దళితపేట మొఖం చూసిన దాఖలు లేవన్నారు. దళితపేటకు ఆటోలు టూవీలర్లు కూడా పోవటానికి సరైన రోడ్డు మార్గం లేదని తెలిపారు. గ్రామానికి గతంలో ఆర్టీసీ బస్సు వచ్చేదని ఈ బస్సు ఈ గుంతల రోడ్లలో నడపలేక సర్వీస్సు ఆపేసారని అత్యవసర పరిస్థితి వైద్యం కోసం వెళ్లాలంటే రెండు కిలోమీటర్లు నడిచి పోవాల్సి వస్తుందని నడవలేని పేషెంట్లు గర్భిణీ స్త్రీలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. దళిత వాడలో సాగర్ పైపులైన గ్రామం నుండీ పోతుందని కానీ దళితులు మాత్రం సాగరనీరు తాగే అర్హత నోచుకోలేదన్నారు. గతంలో పలుదప్పాలుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పాలకవర్గాల సేవలో నిమగ్నమైన పోయిన అధికారులు



దళితుల గోడు వినిపించుకోలేదని ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి దళితవాడకు పోవు రోడ్డు నందనవనం రోడ్డు నుండి దళితవాడ గుండా కనిగిరి గుట్టుపాటిపల్లి రోడ్డుకు లింకు చేసి రోడ్డు ఏర్పాటు చేయాలని దళితవాడలో డ్రైనేజీ సౌకర్యం సాగరు తాగునీటి పాయింట్ ఏర్పాటు చేసి నీటి సరఫరా చేయాలని వీరు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక దళితులు కొండపోగు రాబర్ట్, నాగయ్య, ఇస్మాయిల్, గోన నాగయ్య, ఇజ్రాయిల్, తదితరులు పాల్గొన్నారు.



# నామకరణ మహోత్సవంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే



(షణ్ముఖ వెలుగు, కావలి, అక్టోబర్ 23)

కావలి పట్టణానికి చెందిన అనుమలశెట్టి బద్రీనాథ్–శైలజ, గుంటూరు శ్రీనివాసరావు–కృష్ణప్రియల మనుమరాలు గుంటూరు వైష్ణవి – వంశీల కుమార్తె బారసాల, నామకరణం, ఉయ్యాల వేడుక కార్యక్రమం కావలి పట్టణంలోని హెూటల్ ఎస్సార్ పార్క్‌లో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కావలి అధ్యక్షులు తటవర్తి రమేష్, టీడీపీ నాయకులు కండ్లగుంట మధుబాబు నాయుడు, తిరివీధి ప్రసాద్, తటవర్తి వాసు, కోట రమేష్, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com